**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | మంగళవారం 25 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


# రైలు దుర్ఘటనలను ..అరికట్టండి..



- గడిచిన పదేళ్లలో జరిగిన రైలు ప్రమాదాల్లో 2.6లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు...
- రైలు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో సిట్ తో స్వతంత్ర విచారణ జరిపించాలి...
- కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు చేయాలి...
- రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి...
- ప్రధానికి వి. కృష్ణ మోహన్ లేఖ...

**మన వార్త** దేశవ్యాప్త రైలు దుర్ఘటనలపై, కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ జాతీయ చైర్మన్, ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యదర్శి వి. కృష్ణమోహన్ ఇటీవలే లేఖ రాశారు. కేంద్రం ప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్య తీసుకోవాలని కోరారు ఆ లేఖలో రాసిన వివరాలు ఇవే. కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్, దాని అనుబంధ గుర్తింపు ఇండియన్ రైల్వే ప్రమోటీ ఆఫీసర్స్ ఫెడరేషన్ తదితరులు పలుమార్లు వివిధ అంశాలపై సమర్పించిన వినతి పత్రాలను, కాగ్ తదితర నివేదికలను లేఖకు జత చేశారు. రైలు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో 'సిట్ 'తో స్వతంత్ర విచారణ జరిపించాలి. కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు చేయాలి. జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్సీఆర్బీ) రికార్డుల ప్రకారం గడిచిన పదేళ్లలో జరిగిన రైలు ప్రమాదాల్లో 2.6లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 70 శాతం మంది 2017-21 మధ్య కాలంలో మరణించారు. అయితే ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ విఫలం, పరస్పర విరుద్ధమైన నిబంధనలు, కవచ్ రక్షణ వ్యవస్థ లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణాలు. రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. రైల్వేలో 3,15,780 సాంక్షనై ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయండి. బడ్జెట్ లో కోతలు, చార్జీల పెంపు, స్లీపర్ కోచ్ ల తగ్గింపు, రైళ్ళలో రద్దీ, జాప్యం, రాయితీల ఎత్తివేత, శానిటేషన్, పార్కింగ్ దోపిడీ తదితర సమస్యలను పరిష్కరించండి. రైళ్ళు ప్రయాణించే ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థను నియంత్రించే ఇంటర్ లాకింగ్ వ్యవస్థలో పొరపాటు కారణంగా బాలాసోర్ ప్రమాదం జరిగిందని రైల్వేబోర్డు, రైల్వే మంత్రి తెలిపారు. 2017-21 మధ్య కాలంలో రైల్వేస్‌లో రైళ్ళు పట్టాలు తప్పిన ఘటనలపై కాగ్ ఇచ్చిన నివేదిక వ్యవస్థలోని కొన్ని ప్రమాదకరమైన లోపాలను ప్రముఖంగా ఎత్తిచూపింది. రైల్వే ట్రాక్‌ల్లో నిర్మాణపరమైన లోపాలను, అలాగే పాయింట్లు, లైన్లు, కర్వ్‌లు వంటి అంశాలను తనిఖీ చేసి అంచనా వేసే, ట్రాక్ రికార్డింగ్ కార్ల సోదాలు 30-100 శాతం తగ్గాయని ఆ నివేదిక తెలిపింది. పట్టాలు తప్పిన 1129 ఘటనల్లో 422 ఘటనలు ఇంజనీరింగ్ సమస్యలు (ట్రాక్‌ల నిర్వహణ సరిగా లేక, (171 కేసులు), ట్రాక్ ప్రామాణికాలు పాటించక, (156 కేసులు) వల్లే జరిగాయని తెలిపింది. బోగీల చక్రాల్లో లోపాల వల్ల జరిగిన ప్రమాదాలు 182 ఉండగా, పాయింట్లు సరిగా నిర్దేశించక పోవడం, ఇతర పొరపాట్ల కారణంగా 275 ప్రమాదాలు జరిగాయని నివేదిక తెలిపింది. నిర్వహణా లోపాలతోనే రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాక్ లపై ఒత్తిడి పెరుగుతుంది. అయినా భద్రతా చర్యలు చేపట్టడం లేదు. ఒడిషా రైలు ప్రమాదం నుండి తేరుకోకముందే 40 ప్రమాదాలు జరిగాయి. జూన్ 17న 10 మంది మృతికి దారితీసిన కాంచన్ జంగ్ రైలు ప్రమాదానికి ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ పని చేయకపోవడం, పరస్పర విరుద్ధమైన నిబంధనలతో నెలకొన్న గందరగోళం, కవచ్ రక్షణ వ్యవస్థ లేకపోవడమే ప్రధాన కారణాలు. ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థలో సిగ్నల్ విఫలమైనపుడు, రైళ్ళ నిర్వహణకు సంబంధించిన నిబంధనలు గందరగోళంగా ఉన్నాయి. ఆటోమేటిక్ బ్లాక్ సిస్టమ్స్ ఇన్ జనరల్ అండ్ సబ్సిడరీ రూల్స్ -2008 లో 9వ అధ్యాయంలో తెలిపిన నిబంధనలు పరస్పర విరుద్ధంగా వున్నాయి. వాటిని నిశితంగా సమీక్షించాలి. సిగ్నల్ విఫలమైనపుడు స్టేషన్ మాస్టర్లు జారీ చేసే ట్రావెల్ అథారిటీ టిఎ-912 రెడ్ సిగ్నల్ పడినా దాటేందుకు లోకో పైలెట్లకు అనుమతినిస్తుంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఎమ్మెల్యేలపై అనర్హత వేటు




- సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న బీఆర్ఎస్

హైదరాబాద్మన వార్త : 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుకున్న సంగతి తెలిసిందే. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి మూడు నెలలు పూర్తికావొస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని నిబంధన ఉన్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈనెల 27వ తేదీన హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపైన విచారణ ఉన్నది. హైకోర్టు వెంటనే న్యాయ ప్రకారం నిర్ణయం తీసుకొని దానం నాగేందర్ పైన అనర్హత వేటు వేయకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లేలా నిర్ణయం తీసుకుంది బీఆర్ఎస్ పార్టీ. దానం నాగేందర్‌తో పాటు ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

## టీచర్ల ప్రమోషన్స్‌తో ఖాళీగా మిగిలిన పోస్టులను డీఎస్సీలోలోనే జత చేయాలి



- మెగా డీఎస్సీ ప్రకటించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

హైదరాబాద్ **మన వార్త** : మెగా డీఎస్సీ ప్రకటించాలని డీఎస్సీ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట పట్టారు. టీచర్ల ప్రమోషన్స్‌తో ఖాళీగా మిగిలిన పోస్టులను ఈ డీఎస్సీలో లోనే జత చేయాలని, పరీక్ష నెల రోజులు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ద్వారా 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు నిరుద్యోగులకు హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం జారీ చేసిన 5,089 టీచర్ పోస్టులకు మరో 6 వేల పోస్టులు మాత్రమే కలిపి 11,062 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారని డీఎస్సీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు టీచర్ల బదిలీలు, ప్రమోషన్స్ ప్రక్రియ ముగింపు దశలో ఉన్నందున కొత్తగా ఏర్పడిన 15 వేల టీచర్ పోస్టులు ప్రస్తుత డీఎస్సీలోనే జత చేసి 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో రద్దు చేసి ఆఫ్‌లైన్‌లో చేపట్టాలి. ఆగస్టులో పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. వివిధ లైబ్రరీ హాల్స్, స్టడీ సెంటర్స్ వద్ద అభ్యర్థులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అభ్యర్థులు హెచ్చరించారు.

## అధికార యంత్రాంగ ప్రక్షాళనపై సీఎం రేవంత్ ఫోకస్



హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఐఏఎస్ అధికారుల బదిలీ పైన సుదీర్ఘంగా కసరత్తు చేసారు. ఇప్పుడు ఒకే సారి 44 మంది కీలక అధికారుల బదిలీల పై ఉత్తర్వులు జారీ చేసారు. అందులో గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ గా అమ్రపాలీకి బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వంలోని పలు కీలక శాఖల్లోనూ సీనియర్లకు ప్రధాన బాధ్యతలను కేటాయిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. తెలంగాణలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 44 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసారు. పాఠశాల విద్యా శాఖ కమిషనర్ గా నరసింహారెడ్డి, జలమండలికి ఎండీగా అశోక్ రెడ్డి, సెర్ప్ సీఈవోగా దివ్య, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, ఎక్సైజ్ బాధ్యతలు రిజ్వికి అప్పగించారు. జీహెచ్ ఎంసీ కమిషనర్ గా ఉన్న రొనాల్డ్ రోస్ ను కీలకమైన ట్రాన్స్ కో ఎండీగా బదిలీ చేసారు. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రేటర్ కమిషనర్ గా మహిళా ఐఏఎస్ అమ్రపాలీకి ముఖ్యమంత్రి రేవంత్ బాధ్యతలు అప్పగించారు. పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. యువజన సర్వీసులు పర్యాటక శాఖ క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్ కు బాధ్యతలు కేటాయించిన ప్రభుత్వం దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్ ను నిమమించింది. ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీగా సందీప్ కుమార్, జీహెచ్ఎంసీ ఈవీడీఎం కమిషనర్ గా ఏవీ రంగనాథ్, హెచ్ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్ ను నియమిస్తూ.. సీఎస్ శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు.

# బీసీ జన గణన చేయండి



**చందుర్తి మండల్, జూన్ 24 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** బీసీ జన గణన కార్యక్రమాన్ని చేపట్టాలని చందుర్తి మండలం బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చింతకుంట సాగర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సాగర్ మాట్లా డుతూ..రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి నెల లు గడుస్తున్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం లేదని వెంటనే బీసీ కుల గణన వెంటనే చేసి ముందు న్న స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్ అమలు చే యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం..



**వేములవాడ, జూన్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపుమేరకు సోమవారం వేములవాడ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో చెక్కపల్లి గ్రామ చౌరస్తా వద్ద జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది,పార్టీ తరపున గెలిచి వేరే పార్టీలోకి వెళ్లి కన్న తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని మోసం చేయడానికి మనసు ఎలా వచ్చిందని పార్టీ కార్యకర్తలు విమర్శించారు. అనంతరం సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచులు .సుమన్, మల్లారం తిరుపతి, పిట్టల వెంకటేష్, లక్ష్మణ్, పసుల అంజి ,తీగల శ్రీనివాస్ పొన్నం మహేష్ ,రవీందర్ రెడ్డి, గుంటి అంజయ్య, బండారి శ్రీనివాస్, నేదురి సంతోష్ నెదురి శ్రీకాంత్, తలారి రవి, ఎడపెల్లి రవి, ఎడపెల్లి మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 26న రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పిలుపు ఇచ్చిన ఏబీవీపీ



**మేడ్చల్ జిల్లా జూన్ 24 (మన వార్త ప్రతినిధి: అంతోని)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరుకు మేడ్చల్ జిల్లా కన్వీనర్ రెగోడ్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్,ప్రైవేట్ విద్యా సమస్తలో జర్గుతున్నటువంటి అక్రమ ఫీజుల దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోతుంది,ఇటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుందాం అంటే విద్యార్థులకు మౌలిక వసతులు లేవు.కావున ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని మరియు పాఠశాల విద్యలో నెలకొన్న ఇతర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్ పిలుపునివ్వడం జర్గింది.కావున జూన్ 26న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బందుకు ఏబీవీపీ పిలుపునివ్వడం జరిగింది కావున అన్ని పాఠశాలల యజమాన్యాలు బందులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## ప్రజావాణి లో 202 దరఖాస్తుల రాక



**వేములవాడ, జూన్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 202 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెగా జాబ్ మేళా



**-నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలి**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు:గోపగోని బస్వయ్య గౌడ్**

**శంకరపట్నం,జూన్ 24(మన వార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)** మండలంలోని నిరుద్యోగ యువతీ,యువకులు ఈరోజు నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి,సాయిరాం గార్డెన్స్ లో ఈరోజు ఏర్పాటు చేసిన నియోజకవర్గ మెగా జాబ్ మేళాను మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సుమారు 60 కి పైగా కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని, మండలంలోని 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జగిత్యాల ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం



**చందుర్తి మండల్, జూన్ 24 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
చందుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ దిష్టిబొమ్మను సోమవారం దగ్ధం చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ.. జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ బిఆర్ఎస్ పార్టీ టికెట్ పై గెలిచి అర్ధరాత్రి వేళ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆగ్రహం చెందిన మండల శ్రేణులు సంజయ్ దిష్టిబొబ్బను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య, యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు,, కో ఆప్షన్ మెంబర్ బత్తుల కమలాకర్, తిప్పని శ్రీనివాస్, దప్పుల అశోక్, చిలుక పెంటయ్య, కొమ్ము రమేష్, ఇస్మాయిల్, మరాఠి మల్లీక్, తదితరులు పాల్గొన్నారు

# కూనంనేని సమక్షంలో 30 కుటుంబాలు సిపిఐలో చేరిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 24 ( మన వార్త ప్రతినిధి పల్గుణ)** రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావుపాల్వంచ మండలం బిక్కు తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భూక్యా అమర్ సింగ్, ఉపసర్పంచ్ గుగులోత్ నను ఆధ్వర్యంలో 30 కుటుంబాలు లికొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాసమక్షంలో శనివారం బిక్కు తండా గ్రామంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీకండివా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలోసీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా విజయ్, జకరయ్య, ఎస్ కెపాషా, బానోత్ రంజిత్, ప్రేమ్, సీపీఐ లో చేరిన వారు గుగులోత్ సుక్కు, దావు, అజమీర లక్కు, భూక్య వీరన్న, రాములు వెంకటేష్, రాజు, మంగపతి, వాంగ్డోత్ బాబు, లక్ష్మణ్, శ్రీను, బద్రు, నూనావత్ కృష్ణ, చిన్నలి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ చెంచు గిరిజన ఈశ్వరమ్మకు న్యాయం చేయాలి...



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 24 (మనవార్త ప్రతినిధి:అంతోని )** అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి గద్దర్ అభిమానుల సంఘం రాష్ట్ర కమిటీల డిమాండ్.నేటి ఆధునిక కాలంలో కూడా ఆదివాసీ నిరుపేద గిరిజన మహిళ ఈశ్వరమ్మ పై కొల్లాపూ ర్ నియోజకవర్గం మొలచింతల పల్లి పరిదిలో జరిగిన సంఘట న సభ్య సమాజం సిగ్గు పడేలా చిన్న చిన్న వ్యాపారులు,గుంపు మేస్త్రీలు,ఇసుక వ్యాపారులు, పెత్తందారులు, భూస్వాములు, వలస కూలీల మీద ఆధారపడి బ్రతికే బ్రోకర్ గాళ్ళు అమాయక ప్రజలను బెదిరించి, వారి మాన ప్రాణాల మీద బ్రతికే చెత్తనా కొడుకులు సమాజంలో పెద్ద మనుషులు గా చెలామణి అవుతున్న కొందరు ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని,ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గి అమాయకు లకు అన్యాయం చేయొద్దని గద్దర్ అభిమానుల సంఘం అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీల తరుపున కోరుకుంటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలిఅని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పోలీసు వ్యవస్థ అవగాహ న కల్పించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరు కుంటూ, చెంచు ఈశ్వరమ్మ కు న్యాయంజరిగే వరకు గద్దర్ అభిమానుల సంఘం అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీలఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నా%శీ%. సి. యల్. యాదగిరి, అద్యక్షులు,గద్దర్ అభిమానుల సంఘం %డ% ప్రదాన కార్యదర్శి, అణగారిన ప్రజల హక్కుల పో రాట కమిటి.

## అమరజీవి కామ్రేడ్ చింతలపూడి సత్యం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం



**-సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 24 (మన వార్తా ప్రతినిధి ఫాల్గుణ)** సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య అమరజీవి చింతలపూడి సత్యం 30 వ వర్ధంతి సభ, సుజాతనగర్ మండల సీపీఎం కార్యదర్శి వీర్ల రమేష్ అధ్యక్షతన వారి స్థూపం వద్ద జరిగింది. ఈ సభలో ముఖ్య అతిదులుగా సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కామ్రేడ్ చింతలపూడి సత్యం 1980 దశకం నుండి సుజాతనగర్ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు పడుతున్న బాధలు చూసి చలించి కూలి రేటుల పెంపుదలకీ జరిగిన పోరాటంలో ఆనాటి ప్రభుత్వం చింతలపూడి సత్యంని 25 రోజుల పాటు వరంగల్ సెంట్రల్ జైల్ లో పెట్టిన మొక్కవోని దీక్షతో కూలీ రేటుల పెంపుకు కృషి చేసారని, 1989 లో సింగభూపాలెం ప్రాజెక్ట్ మరమ్మతులు చేయాలని, ఆయకట్టు చివరి భూములకు నీరు అందాలని 5 రోజుల పాటు రైతుల పక్షాన నిరాహార దీక్ష చేసి ఎట్టకేలకు మరమ్మతులు చేపించిన రైతు పక్షపాతి అని, ఈ ప్రాంత హమాలి హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఈ ప్రాంత సీపీఎం పార్టీ ఉద్యమ కార్యక్రమంలో కీలకమైన పాత్ర పోషించి పార్టీ నిర్మాణం కొరకు ఎంతో తోడ్పాటు చేసారని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కున్సోత్ ధర్మ , నర్రా శివరామ కృష్ణ, గండమాల భాస్కర్,భూక్య శంకర్,సత్యం సతీమణి భాగ్యలక్ష్మి, కుమారులు చింతలపూడి నరేష్ కుమార్, చింతలపూడి సాయి కుమార్, బైరు వేణుగోపాల్ నల్లగోపు పుల్లయ్య , కొండే కృష్ణ, బచ్చలకూర శ్రీను, ఉడుగుల శ్రీకాంత్ , బాలు వెంకటేశ్వర్లు,మద్దేబోయిన గోవర్ధన్, వీర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు

## జీవో 17ను రద్దు చేసి, 5 లోపు పెన్షన్స్ ఇవ్వాలని వినతి



**జహీరాబాద్, జూన్24(మన వార్త ప్రతినిధి):** ఆసరా పెన్షన్లకు ఆదాయ పరిమితి విధించే ప్రభుత్వ ఉత్తర్వు 17 ను రద్దు చేయాలని, ప్రతి నెల 5 వ తేది లోపు పెన్షన్లు పంపిణీ చేయాలని వికలాంగుల హక్కుల వేదిక జహీరాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎన్పిఆర్డి డివిజన్ అధ్యక్షుడు నర్సింహులు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ మంజూరుకు ఆదాయ పరిమితి విదించేందుకు జీవో 17ను విడుదల చేసిందని, ఈ జీవో అమలుతో 3 ఎకరాల భూమి, స్వంత ఇల్లు, వాహనాలు, ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం నుండి పారితోషకం తీసుకుంటున్న వాళ్లు పెన్షన్స్ తీసుకోవాలంటే వికలాంగుల పాలిట శాపంగా మారుతుందని అన్నారు. ప్రజా పాలనలో కొత్త పెన్షన్స్ కోసం వేలాది మంది దరఖాస్తూ చేసుకుని 6 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదన్నారు. ప్రతి నెల సకాలంలో పెన్షన్స్ ఇవ్వకపోవడంతో వృద్దులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం కేటాయించాలనే జీవో 1ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, రాజు, వాజిద్, శివరాజ్, మచ్చేందర్, తది తరులు పాల్గొన్నారు.


## ఒడితల ప్రణవ్ సవాల్... ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతి సవాల్...



**-నేడు చెల్పూర్ లో ఏం జరుగబోతోంది....?**

**జమ్మికుంట, జూన్24( మన వార్త ప్రతినిది)** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లో చర్చకు దారి తీసిన సవాల్, ప్రతి సవాల్.ఈ విషయంపై తో కాంగ్రెస్- బిఆర్ఎస్ పార్టీలో నాయకులు నేడు చెల్పూర్ గ్రామంకు సిద్ధం కాగా అక్కడ ఏం జరుగుతుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ముందుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ చెల్పూర్ హనుమాన్ టెంపుల్ వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని సవాలు విసరగా నేను దానికి సిద్ధం అంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. కాంగ్రెస్ గడువు కంటే గంట ముందే చెల్పూర్ హనుమాన్ ఆలయంకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వస్తానని, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చారు. దీంతో నేడు ఉదయం 11.00 గంటలకు వస్తానంటూ ప్రణవ్ సవాల్ చేయడమే కాక ఆధారాలతో నిరూపిస్తానని వెల్లడించడంతో నేడు చెల్పూర్ కు ఇరు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో రానుండటంతో ఏం జరుగబోతోంది చర్చనీయాంశంగా మారింది ..? నువ్వా నేనా అన్నట్లుగా లీడర్లు తొడలు కొడుతుండడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో టెన్షన్ టెన్షన్ నెలకొంది. అయితే భద్రత దృష్ట్యా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు పోలీసులు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులను, నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఇంట్లో దొంగలు పడి విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారు..



**జమ్మికుంట, జూన్ 24( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో గల ఓ ఇంటిలో దొంగలు పడి విలువైన వస్తువులను దోచుకెల్లినట్లు పట్టణ సీఐ వరగ%శీ%టి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కెనాల్ సమీపంలో నివాసముంటున్న శ్రీపతి రమేష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి సొంత గ్రామమైన ఓదెల మండలం గుంపుల గ్రామంలోని వారి బంధువుల ఇంటిలో శుభకార్యానికి శనివారం వెళ్లారు. ఈ తరుణంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోకి చొరబడి 20 తులాల వెండి, అర్ధతులం బంగారం, లక్ష రూపాయల నగదును దోచుకెల్లినట్లు బాధితుడు తెలిపాడు.ఇటీవలే ఆ ఇంటిలో ఓ శుభకార్యం జరగగా బంగారం వెండి వస్తువులను ఇంటిలోనే ఉంచి బయటికి వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున ఇంటికి రావడంతో తలుపులు తెరచి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి తలుపులు తెరచి వున్నాయి. బాధితులు లబోదిపొమ్మంటూ విలపించారు. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ వరంగంటి రవి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి బడుతుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ప్రజావాణిలో ఫీజు రీయంబర్స్మెంట్ దరఖాస్తు



**వేములవాడ జూన్ 24(మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాల తరుపున రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా అనగా 2021-22,22-23,23-24 విద్యాసంస్థలకు ఇవ్వవలసి నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాలను విడుదల చేయకపోవడం వలన గత వారం జూన్ 19వ తేదీన రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద శాంతి దీక్షను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ దానికి ప్రభుత్వం నుంచి ప్రతిస్పందన రాకపోవడంతో ఈరోజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వం కొన్ని నిధులను విడుదల చేసి, టోకెన్లు ఇచ్చినా ఇంతవరకు ఆ టోకెన్ల డబ్బులు విడుదల కాకపోవడం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని, లేదా ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయని పక్షంలో విద్యార్థుల నుండి కళాశాల ఫీజును వసూలు చేసుకునేందుకు అవకాశం కల్పించి మమ్మల్ని ఆదుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని సంఘం నాయకులు ట్రెజరర్ శేఖర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఏ జితేందర్ రావు, ఈసీ మెంబర్స్ నీలి భూమేష్, గుండా శ్రీకాంత్ సభ్యులు జగన్ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం..



**వేములవాడ, జూన్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** మండల కేంద్రంలో పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వర్షాకాలం ఉన్నందున మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని,ప్రతి ఊరిలో ప్రతీ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా ప్రతిరోజు డ్రై డే గా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే గ్రామాల్లో మరియు సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణకు మందులు స్ప్రే చేయాలని, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని,సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రార్థన సమయంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు,నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్,ఎంపిడివో శశికల,వైద్యధికారి వేణు మాధవ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ గా నాగు చౌహాన్



**జహీరాబాద్, జూన్ 24(మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ మండలం శేఖాపూర్ తాండా నివాసి నాగు చౌహాన్ కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ జిల్లా వైస్ ఛైర్మన్ గా నాగు చౌహాన్ నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్ లోని ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజ నర్సింహా నివాసంలో, మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు నాగు చౌహాన్ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కి, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా లోని తండాలలో తిరిగి గిరిజన ప్రజల హక్కుల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## అంగన్వాడి పాఠశాలలో గ్రోత్ మేళా



**శంకరపట్నం,జూన్ 24(మన వార్త ప్రతినిధి)**
రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి పాఠశాలలలో గ్రోత్ మేళా కార్యక్రమం నిర్వహించాలన్న కమిషనర్ వాకాటి కరుణ ఆదేశాలతో మండల పరిధిలోని కన్నాపూర్,ధర్మారం గ్రామాలలోని అంగన్వాడి పాఠశాలలలో సోమవారం అంగన్వాడి సూపర్వైజర్ స్రవంతి గ్రోత్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల బరువులను తూకం వేసి వారికి అందించాల్సిన పోషకాహారాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పరుశరాములు, జీవిత,అంగన్వాడీ టీచర్లు గాజుల కాంత,కాటం రాజమణి,యశోదలు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలి



**గంభీరావుపేట ,జూన్ 24 (మన వార్తా ప్రతినిధి)**
గంభీరావుపేట మండల కేంద్రంలో క్యాంపస్ గ్రంథాలయం ముందు సుతారి రాజు అతని ఆధ్వర్యంలో 15 మంది నిరుద్యోగ యువత నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ. గ్రూప్ 1 లో 1:100 , ప్రిలిమ్స్ నుండి మెయిన్స్ కు క్వాలిఫై చేయాలి గ్రూప్ 2 పోస్టుల సంఖ్య2000 పెంచాలి,గ్రూప్ 3 పోస్టుల సంఖ్య 3000 ఇవ్వాలి,టీచర్ల బదిలీలు కావడం వల్ల భారీగా ఖాళీలు ఏర్పడిన కారణంగా 25000 మెగా డీఎస్సీ, నోటిఫికేషన్ ఇవ్వాలి,%+.నా% 46 అమలు చేయాలని,అభ్యర్థులు ప్లకార్డ్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజు, సునీల్, వెంకటేష్, మధు, భరత్, సాయి, రాజశేఖర్, లావణ్య, వర్షిణి మొదలగు నిరుద్యోగ యువత పాల్గొన

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**-తోట లహరి**


**వేములవాడ జూన్ 24 ( మన వార్తా ప్రతినిధి )** వేములవాడ పట్టణంలో అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో పల్లేర్ల శేఖర్, పార్వతి భీమేశ్ లాస్య, ఎద్దండి రాజు సరళ, సంవత్సర దాతలు తోట లక్ష్మి గార్ల సహకారంతో మొదటి రోజు 150మంది అన్నార్తులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,అనంతరం తోట లహరి మాట్లాడుతూ ట్రస్టు తరుపున అన్నదానం నిత్యం జరుగుతుందని ఎవరైనా శుభకార్యాలు పేదలకు అన్నదానం చేయాలనే సంకల్పం ఉన్నవారు ట్రస్టు నెంబర్ ను సంప్రదించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె కోరారు అనంతరం ట్రస్టు సభ్యులకు ఆమె శుభాకాంక్షలతో పాటు ధన్యవాదాలు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో సంస్థ సభ్యులు తోట రాజేష్, ఎద్దండీ రాజు, కూరగాయల మధు, కోరేపు నరేష్, నేరెళ్ళ అఖిల్ గౌడ్, రవి ప్రిన్స్, చేంద్రగిరి రాజేష్, జితేందర్, తోట శ్రీకాంత్ లతో పాటు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం



**పటాన్ చెరువు, జూన్ 24 (మన వార్త ప్రతినిధి):** పటాన్ చెరువు ఐ.సి.డి.యస్ లో జాతీయ విద్యా విధానంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి పిల్లలకు అత్యంత నాణ్యతతో కూడిన పూర్వప్రాథమిక విద్యను అందించడానికి అంగన్వాడీ టీచర్లకు 03 (మూడు) రోజుల శిక్షణ కార్యక్రమం ఈ రోజు ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్, పటాన్ చెరువు కార్యాలయంలో సి.డి.పి.ఓ చంద్రకళ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో సమగ్రాభివృద్ధి జరగడానికి, నూతన పాఠ్యప్రణాళికపై అంగన్వాడి టీచర్లకు శిక్ష ఇవ్వడం జరుకుతుందని పిల్లలకి అత్యంత నాణ్యతతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడానికి సులభత అవుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మణెమ్మ, ప్రతిభ, సల్మా, కవిత, జియ, మీరాబాయి, విశ్వనీతా, అసీమ ప్రేమజీ పాటు ఈ శిక్షణని నిర్వర్తిస్తున్నారు.

## మంచిర్యాల జిల్లాలో అన్ని హంగులతో నార్త్ ఇన్ హొటల్



**మంచిర్యాల్ జూన్ 24 (మన వార్త ప్రతినిధి )** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల ప్రారంభమైన నార్త్ ఇన్ హొటల్ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుంది. జిల్లా వేగవంతంగా విస్తరించడంతో ఆయా రాష్ట్రాలకు చెందినటువంటి వారు ఇక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి రోజువారీగా వేలాదిమంది వారి స్వరాష్ట్రాళ్లతోపాటు ఇతర ప్రాంతాలకు పనుల నిమిత్తం రైలు ప్రయాణం చేస్తూ ఉంటారు. దీనితో జిల్లాలోని బెల్లంపల్లి చౌరస్తాలో అన్ని రంగులతో ఈ హొటల్లు ఓ మాయమహల్లా తయారు చేశారు. అన్ని రాష్ట్రాలకు చెందిన వంటకాలు ఇందులో తయారుచేస్తున్నారు. రుచికరమైన వంటకాలకు నార్త్ ఇన్ హొటల్, కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. భోజన ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఆదివారం బుధవారం రెండు రోజులు 500 రూపాయలకే అన్లిమిటెడ్ 25 రకాల వంటకాలు ఇస్తున్నారు. దీనితో హొటలకు వెళ్లే భోజనప్రియులు తృప్తిగా భోజనాలు చేస్తున్నారు. 2500 చెల్లించి వారికి ఐదు కూపన్లు అందజేస్తున్నారు. ఈ కూపన్లు పొందిన వారికి ప్రత్యేకంగా హొటల్లో విడుదల చేసుకోవడానికి ఒక రూము కూడా కేటాయిస్తున్నారు .ఐదు కూపన్లు తీసుకున్నవారుఎప్పుడైనా ఓట్టులువచ్చి భుజించవచ్చని చెబుతున్నారు. బర్తడే లు చేసుకునే వారికి ప్రత్యేకంగా ఆర్డర్లపై తక్కువ ధరకే వెజిటేరియన్ నాన్ వెజిటేరియన్ భోజనాలు కూడా అందిస్తున్నారు. నార్త్ సౌత్ ఇండియా వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఉన్నాయి. ప్రత్యేకంగా తెలంగాణ వంటకాలు అదరగొడుతున్నారు. మంచిర్యాల నడిబోడ్డున ఉండడంతో దూర ప్రాంతాల వారు కూడా ఈ హొటల్కు వచ్చి కుటుంబాలతో భోజనాలు చేసి ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు. ఏది ఏమైనా మంచిరాల కేంద్రంలో హైదరాబాదు లాంటి మహానగరాన్ని తలపించే విధంగా అతిపెద్ద హొటల్ ఏర్పాటు చేయడం అన్ని రకాల వంటకాలను పరిచయం చేస్తూ భోజన ఆకట్టుకోవడం నార్త్ ఇన్ హొటల్ కి చెందిందని చెప్పవచ్చు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఎల్ఓసి అందజేత



**గంభీరావుపేట ,జూన్ 24( మన వార్తా ప్రతినిధి)**
గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్ తండా గ్రామంలో భూక్య పూర్ణ అనే గిరిజన మహిళకి కాంగ్రెస్ పార్టీ తరఫున గత ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న భూక్య పూర్ణకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ వారి ఆరోగ్యానికి సహాయం కోసం రెండు లక్షల 50 వేల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధుల నుండి మంజూరు చేసి ఈరోజు వారికి గంభీరావుపేట మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ఎల్ఓసిని అందజేయడం జరిగింది అయితే గత ఆరు నెలల నుంచి ఆమె అనారోగ్యం కారణంగా హాస్పిటల్కు పోతే డాక్టర్లు ఐదు లక్షల రూపాయలు వారి సర్జరీకి అవుతాయం చెప్పగానే వారి బాధ ఎవరికి చెప్పుకోలేక ఇంట్లోనే మంచానికే పరిమితం అయ్యారు అయితే గత రెండు రోజుల క్రితం మండల అధ్యక్షుడు హమీద్ కి ఈ సమాచారం తెలియడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి అలాగే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ విషయం అందజేయగా వారు వెంటనే స్పందించి రెండు లక్షల 50 వేల రూపాయలు వారికి కేటాయించడం జరిగింది అయితే వారు ఈ ఎల్ ఓ సి అందగానే వారి కుటుంబానికి ఎంతో భరోసాగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి మేము ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు అయితే ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు అజ్మీర భాస్కనాయక్ మాట్లాడుతూ ఒక గిరిజన మహిళకి సహాయం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే ప్రభుత్వవిప్పు ఆది శ్రీనివాస్ కి సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి కి అలాగే మండల అధ్యక్షుడు హమీద్ కి గిరిజనుల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు హమీద్, ఎంపీటీసీ పరశురాములు, సీనియర్ నాయకులు, అంజా గౌడ్, వెంకటయ్య, సత్తయ్య, ఓరిగంటి నరసింహులు, బుఖ్య రమేష్ నాయక్, మురళి నాయక్, ప్రభాకర్, నాంపల్లి, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## అభివృద్ధిని, పాలను మరచి బూడిద రాజకీయం చేస్తున్నారు..



**-జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్.**


**జమ్మికుంట, జూన్ 24( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి బూడిద పంచాయితీ ముందు పెట్టుకొని పబ్బం గడుపుతున్నాడనిజమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిస్తే 1000 కోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తాను మాట తప్పను మడమ తిప్పను అని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కౌశిక్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది గుర్తు చేశారు. హామీలన్నీ గాలికి వదిలేసి ఇచ్చిన మాట తప్పి కేవలం తెలంగాణ భవన్ ను వదలకుండా అక్కడే మీడియా సమావేశాలు తప్ప హుజురాబాద్ కు చేసేది ఏం లేదని శ్రీరామ్ శ్యామ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు 10 లక్షల రూపాయలలో కొంతమంది లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మాత్రమే వచ్చాయని దళిత బంధు లబ్ధిదారులు అధికారులకు, నాయకులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ డబుల్ బెడ్ రూమ్ పథకం కింద హుజురాబాద్ , జమ్మికుంట పట్టణంలో కమలాపూర్ లో డబల్ బెడ్ రూమ్ నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు.నిర్మాణం పూర్తయినవాటిని ఇంతవరకు ఒక నిరుపేద కుటుంబానికి కూడా ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అప్పటి ఎమ్మెల్సీ ఇప్పుడున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా పట్టాదారులకు ఇండ్ల స్థలం కేటాయించినప్పటికీ లబ్ధిదారులకు చేరలేదని వారు గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న సమస్యలు స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవాలని అన్నారు. ఈ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు.

## పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్థపై కలెక్టర్ కు ఫిర్యాదు



**శంకరపట్నం,జూన్ 24,(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకున్నాయని మొలంగూర్ గ్రామానికి చెందిన యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరే గణేష్ సోమవారం కరీంనగర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పోలీస్ క్వార్టర్స్ చుట్టూ చెట్ల పొదలు విరివిగా పెరిగాయాని,విషపురుగులు సంచరిస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.వర్షాలు కురుస్తుండడంతో క్వార్టర్ల చుట్టూ గడ్డి,చెట్లపొదలు పెరిగి నివాసముంటున్న పోలీస్ సిబ్బందితోపాటు కుటుంబ సభ్యులకు ప్రాణహాని కలిగే అవకాశం ఉందని,క్వార్టర్లలో మౌలిక వసతులు లేకుండా శిథిలావస్తకు చేరుకున్నాయన్నారు.ప్రభుత్వం స్పందించి నూతన పోలీస్ క్వార్టర్స్ నిర్మించాలని కరీంనగర్ ప్రజావాణిలో గణేష్ ఫిర్యాదు చేశారు.

## ప్రైవేట్ లాడ్జీలను డిఎస్పి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు..



**వేములవాడ, జూన్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాలతో వేములవాడ లో డిఎస్పి నాగేంద్ర చారి, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు అంజయ్య, ఎల్లా గౌడ్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, మరియు జిల్లా డిస్టిక్ గార్డ్స్, పోలీస్ స్టేషన్ సిబ్బందితో వేములవాడ లో గల 49 లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు చేసారు.

## ఇరిగేషన్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందిన మీర్జా నజీరుల్ల భైగ్



**గజ్వేల్ జూన్ 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇరిగేషన్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందిన శ్రీ మీర్జా నజీరుల్ల భైగ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీ మీర్జా నజీర్ ఉల్లా బేగ్ పదవి విరమణ ప్రత్యేక సమావేశంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేశారు అనంతరం గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ %చీఏ%. రాజమౌళి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలు ఇరిగేషన్ శాఖలో పనిచేసి ఎలాంటి చిన్న రిమార్క్ లేకుండా సర్వీస్ ను కొనసాగించి డిపార్ట్మెంట్ లో అందరి మన్నలను పొంది పదవి విరమణ చేయడం చాలా సంతోషం అని తెలియజేస్తూ శేష జీవితం మంచిగా జరగాలని ప్రజాసేవలో ఉండి సేవ చేస్తూ తోటి ఉద్యోగులకు తన వంతు సేవను లను అందించాలని కోరుతూ మరొకసారి వారికి కుడుము సభ్యులకు శుభాభివందనం తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, వారి సోదరులు, మరియు ఇరిగేషన్ శాఖలో వారితో పని చేసిన అధికారులైన %ంఏ% రిటైర్డ్ శ్రీ కేఎన్ ఆనంద్, , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రావుఫ్, నూరుద్దీన్, మరియు వారి స్నేహితులు, బంధుమిత్రుడు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణ మాఫీ ఆరు గ్యారంటీలను ఆగస్టు 15 లోగా
## ఆమలు చేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి...



**గజ్వేల్ జూన్ 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఆగస్టు 15తేదీ లోగా రైతులకు ఏక కాలంలో 2లక్షల రూపాయల రుణ మాఫీతో పాటు ఆరు గ్యారంటీలలోని 13హామీలను ఆమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని గజ్వెల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా చేసిన సవాలుకు హరీష్ రావు సిద్ధంగా ఉ న్నారని దమ్ముంటే చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరీష్ రావు సవాలుని స్వీకరిస్తునట్లు ప్రకటించాలని అన్నారు. అడ్డగోలు హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఇచ్చిన బాధ్యతగా ప్రతిపక్ష పార్టీగా ప్రజలకిచ్చిన హామీలను గుర్తుచేస్తే భరించలేకపోతుందని అన్నారు. అధికారంలోకి రావడానికి పలు డిక్లరేషన్లు, గ్యారెంటీలు, బాండ్ పేపర్లు రాసి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు కొత్తవి ఇవ్వడం అంటుంచి పాత పథకాలని కూడా కొనసాగించడంలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పాల రమేష్ గౌడ్. ఎండి హైమద్. తదితరులు పాల్గొన్నారు

## సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం



**గంభీరావుపేట ,జూన్ 24 (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున టిఆర్ఎస్ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్స్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ లోకి చేరేముందు బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్లాలని సూచించారు కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ కి చేరడం సిగ్గుసేటాని టిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు ఇప్పటికైనా ఎమ్మెల్యే పదవికి పార్టీకి రాజీనామా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నారాయణ పాపగారి వెంకటస్వామి వంగ సురేందర్ రెడ్డి కొమిశెట్టి లక్ష్మణ్ మాజీ ఎంపిటిసి ఇక దండి సామి లింగం యాదవ్ పెద్దవిని వెంకట్ యాదవ్ రాజారాం సలీం పాషా తోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# విద్యను వ్యాపారం చేస్తుంది కాంగ్రెస్..



**-బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట, జూన్ 24( మన వార్త ప్రతినిధి):** నూతన విద్యాసంవత్సరం ఆరంభమైనప్పటికీ తెలంగాణలో విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న అధిక ఫీజు వసూళ్లపై, సెంట్రల్ సిలబస్ పేరుతో ఫీజుల దోపిడీ అనేక అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధానాలు మార్చు తేవాలని,మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వసతులను మరియు ప్రైవేట్ పాఠశాలల తనిఖీ లు జరపాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రైవేట్ పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురాకపోవడం సిగ్గుచేటని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యను వ్యాపారంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాల ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతుల రాజకుమార్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, దేవులపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గార్డియన్ స్కూల్లో నోట్ బుక్స్ పంపిణీ..



**జమ్మికుంట, జూన్ 24( మన వార్త ప్రతినిధి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియాన్ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.నేటి సమాజంలో తక్కువ ఫీజులతో, విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ సమాజ సేవ చేస్తున్న గార్డియన్ పాఠశాల యాజమాన్యాన్ని ఎం ఈ ఓ అభినందించారు. తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ నూతన పోకడలకు హంగులు ఆర్భాటాలకు వెళ్లి అనవసరమైన వృధా ఖర్చులు చేస్తూ ఆర్థికంగా నష్టపోవద్దని ఇటువంటి సేవ దృక్పథంతో నడుస్తున్న సంస్థలలో చేర్పించాలని తెలిపారు. ఆఫీస్ పరంగా ఎటువంటి సహాయ సహకారాలు పాఠశాలకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా పాఠశాలకు విచ్చేసిన మండల విద్యాధికారిని ఫౌండేషన్ కోఆర్డినేటర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాహితి ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బూడిద రాజకీయాలు ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టండి..

**-ఎర్రబెల్లి సంపత్ రావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు.**



**జమ్మికుంట, జూన్ 24( మన వార్త ప్రతినిధి)** అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీలకు చెందిన హుజురాబాద్ నియోజక వర్గ నాయకులు గత 20 రోజులుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఒక ప్రకటన ద్వార ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి అయినా పొన్నం ప్రభాకర్ పై రామగుండం నుండి తరలిస్తున్న ఫ్లైయాష్ లో లక్షలాది రూపాయలు తీసుకున్నాడని గత 20 రోజులుగా ఆరోపణ చేసినప్పటికీ నేటి వరకు పొన్నం ప్రభాకర్ గారు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తుందని సంపత్ రావు అన్నారు. పొన్నం ప్రభాకర్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు కౌశిక్ రెడ్డి అసత్యపు ఆరోపణల తో చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేసినప్పటికీ కౌశిక్ రెడ్డి చూపిస్త లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారని, అలాంటప్పుడు కౌశిక్ రెడ్డి వద్ద ఆధారాలు ఉంటే చూపించకపోవడం కరెక్ట్ కాదని అన్నారు. కౌశిక్ రెడ్డి వద్ద ఆధారాలు ఉంటే వెంటనే బహిర్గతం చేయాలని సంపత్ రావు డిమాండ్ చేశారు. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. వెంటనే ఫ్లైయాష్ తరలింపులో వున్న వాస్తవ విషయాలు ప్రజలకు తెలియాలని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు రాజకీయాలు మాని ప్రజా సమస్యలను పట్టించుకోవాలని సంపత్ రావు సూచించారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో రెండు పార్టీలకు హుజురాబాద్ ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని సంపత్ రావు హెచ్చరించారు.

# చెల్పూర్ హనుమాన్ సాక్షిగా ప్రమాణానికి సిద్ధమా కౌశిక్..



**-పొన్నం పై ఆరోపణలు చేస్తే సూర్యుడి పై ఉమ్మేసినట్లు...**
**-ప్రణవ్ సవాల్...**

**జమ్మికుంట, జూన్ 24( మన వార్త ప్రతినిధి):** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఉద్యోగాల పేరా, ఇసుక మాఫియా, రైస్ మిల్లర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని, దానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో మంగళవారం ఉదయం 11 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్ ఆంజనేయస్వామి వద్దకు వస్తున్నామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా డబ్బులు తీసుకోలేదని వచ్చి ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ సవాల్ విసిరారు.సోమవారం హుజరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఫ్లై యాష్ విషయంలో ఎన్ టి పి సి కూడా పూర్తి ఆధారాలు ఇచ్చిందని, ఫ్లైయాష్ తరలింపు కూడా గైడ్లెన్స్ ప్రకారమే నడుస్తుందని వివరణ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వ అధికారులను బ్లాక్ బుక్ ఉందని బెదిరిస్తున్నారని, మొన్నటిదాకా రేట్ బుక్ అన్నారని ఇప్పుడు బ్లాక్ బుక్ అంటున్నారని ఇక మీద పింక్ బుక్కు కూడా దగ్గర పెట్టుకోమని ఎద్దేవా చేశారు. . రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ అతి త్వరలోనే చేస్తున్నామని రుణమాఫీ ఒక చరిత్ర అవుతుందని అన్నారు. మీడియా సమావేశంలో పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, గుడెపు సారంగపానీ, పుదరి రేణుక,సదానందం తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసీస్ పై టీమిండియా ఘన విజయం..



206 పరుగుల లక్ష్యఛేదనలో ఆసీస్‌కి మొదటి ఓవర్‌లోనే షాక్ తగిలింది. 6 బంతులు ఆడి 6 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్‌ని అర్ష్‌దీప్ సింగ్ అవుట్ చేశాడు. అయితే ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ కలిసి రెండో వికెట్‌కి 81 పరుగులు జోడించారు. ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో 2 వికెట్లు తీశాడు అర్ష్‌దీప్ సింగ్. 19వ ఓవర్‌లో బుమ్రా 10 పరుగులు ఇవ్వగా ఆఖరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 29 పరుగులు అవసరం అయ్యాయి.. హార్ధిక్ పాండ్యా 4 పరుగులే ఇవ్వడంతో భారత జట్టు, టేబుల్ టాపర్‌గా సెమీస్ చేరుకుంది..అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగుల భారీ స్కోరు చేసింది.కోహ్లీ అవుటైన తర్వాతి ఓవర్‌లోనే మిచెల్ స్టార్క్‌ని టార్గెట్ చేసి, 4 సిక్సర్లు, ఓ ఫోర్ బాది 28 పరుగులు రాబట్టాడు రోహిత్ శర్మ.. పవర్ ప్లే ముగిసే సమయానికి వికెట్ కోల్పోయి 60 పరుగులు చేసంది టీమిండియా. రోహిత్ శర్మతో కలిసి రిషబ్ పంత్ రెండో వికెట్‌కి 84 పరుగుల భాగస్వామ్యం జోడించాడు. 14 బంతుల్లో ఓ ఫోర్, ఓ సిక్సర్‌తో 15 పరుగులు చేసిన రిషబ్ పంత్‌ని మార్కస్ స్టోయినిస్ అవుట్ చేశాడు.. 41 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సర్లతో 92 పరుగులు చేసిన రోహిత్ శర్మ, మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అంతర్జాతీయ టీ20ల్లో 6వ సెంచరీ చేసే అవకాశాన్ని 8 పరుగుల దూరంలో మిస్ చేసుకున్నాడు రోహిత్ శర్మ..16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 31 పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్‌ని కూడా మిచెల్ స్టార్క్ అవుట్ చేశాడు.. 22 బంతుల్లో 2 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 28 పరుగులు చేసిన శివమ్ దూబే, స్టోయినిస్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. హార్ధిక్ పాండ్యా 17 బంతుల్లో ఓ ఫోర్, 2 సిక్సర్లతో 27 పరుగులు చేయగా రవీంద్ర జడేజా 5 బంతుల్లో ఓ సిక్సర్‌తో 9 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిస్ రెండేసి వికెట్లు తీశాడు. జోష్ హాజల్‌వుడ్ 4 ఓవర్లలో 14 పరుగులు మాత్రమే ఇచ్చి, విరాట్ కోహ్లీ వికెట్ తీశాడు..